# ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు ఇంగ్లీష్‌పై అవగాహన సదస్సు

**బాసర:** బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు ఇంగ్లీష్‌పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో పాటు భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల హాజరయ్యారు. ప్రొఫెసర్ శంకర్ ఇంగ్లీష్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. భాషపై నైపుణ్యం పెంచుకునేందుకు పలు మెళకువలను సూచించారు. ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సుదీర్ఘంగా వివరించారు. ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెంచుకునేందుకు ఏ రంగంలోనైనా నైపుణ్యత సాధించవచ్చని ఆయన విద్యార్థులకు సూచించారు.

ఆంధ్రజ్యోతి Wed, 29 November 2017
epaper.andhrajyothy.com//c/24084231

# ట్రిపుల్ ఐటిలో విద్యార్థులకు ఆంగ్లంపై అవగాహన



మనతెలంగాణ/ బాసర: ట్రిపుల్ఐటిలో ఆంగ్ల భాషపై భైంసా ప్రభుత్వడిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులకు మంగళవారం ఒక్కరోజు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా బాసర ఆర్జీ యూకేటి ఆంగ్ల శాఖ అధ్యాపకులు శ్రీ గుజ్జరిశంకర్ మాట్లాడుతు ఆంగ్ల భాషపై మాట్లాడుతూ భాష పరిశోధన, పరిజ్ఞానాన్ని నేర్చుకోవడం చాలా సులభకరమైన అంశమని విద్యార్థులు ఆంగ్లపై ఎటువంటి ఆందోళన చెందకుండా తెలుగుభాషపై ఏలా మక్కువ చూపు తామో అదే విధంగా ఆంగ్లభాషపై చూపాలన్నారు. మారుతున్న సమాజంలో సాంకేతిక విధా నంలో దూసు కెళ్తున్న నేటి సమాజం ఆంగ్ల మాధ్యమంలో కొలువులు, తదితర అంశాలపై ఏర్పడడంపై నేటి యువత ప్రత్యేక శ్రద్ధ వహించి చదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ట్రిపుల్ఐటి పరి పాలన అధికారి వెంకటస్వామి, పిఆర్వో మధూసుధాన్, భైంసా ప్రభుత్వ పారశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రావు , అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంగ్ల భాషపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

బాసర : ట్రిపుల్‌ఐటీ కళాశాలలో భైంసా పట్టణంలోని గోపాల్‌రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులకు మంగళవారం ఆంగ్ల భాషపై అవగాహన కల్పించారు. భాష పరిశోధన శాల ద్వారా ఆంగ్ల భాష పరిజ్ఞానాన్ని నేర్చుకోవడం అనే అంశంపై ట్రిపుల్‌ఐటీ ఆంగ్ల శాఖ అధ్యక్షుడు గుజ్జారి శంకర్ విద్యార్థులకు వివరించారు. ప్రొజెక్టర్, ల్యాప్‌ట్యాప్‌ల సహాయంతో విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఆంగ్ల శాఖ అధ్యక్షుడు డాక్టర్ స్వామి, అధ్యాపకురాలు డాక్టర్ రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
నిర్మల్
Wed, 29 November 2017
epaper.ntnews.com//c/24084298

# ‘సాధనతోనే ఆంగ్లంపై పట్టు సాధించొచ్చు’

బాసర/భైంసా(ముథోల్): సాధనతోనే ఆంగ్లంపై పట్టు సాధించవచ్చని ఆర్జీయూకేటీ ఆంగ్లభాష అధ్యక్షుడు గుజ్జురి శంకర్ అన్నారు. మంగళవారం బాసర ఆర్జీయూ కేటీలో ఆంగ్లశాఖ ఆధ్వర్యంలో భైంసా పట్టణంలోని గోపాల్‌రావుపటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఆంగ్లభాషపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆంగ్లభాష పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి విద్యార్థులు విధిగా సాధన చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల్లో భాష నైపుణ్యాన్ని పెంపొందించడానికి కృషి చేద్దామన్నారు. విద్యార్థులు భాషపై పట్టు సాధించుకోవడానికి ప్రతీరోజు చదవడం, రాయడం, వినడం, మాట్లాడడం చేయాలన్నారు. భైంసా డిగ్రీ కళాశాల ఆంగ్లశాఖ అధ్యక్షుడు డాక్టర్ దండుస్వామి, అధ్యాపకులు పిండిగ శ్రీనివాస్, రాజీరు, సల్లా శ్రీనివాస్, రాణి తదితరులున్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY
Wed, 29 November 2017
epaper.sakshi.com//c/24084082















